క్లుప్తంగా

నేటి నుంచి భగవద్గీత జయంతి వారోత్సవాలు

సూర్యాపేట : భగవద్గీత జయంతిని పురస్కరించుకొని దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం నుంచి 15వ తేదీ వరకు గీతా జయంతి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐక్యవేదిక కన్వీనర్ వేణుగోపాలచార్యులు, కో కన్వీనర్లు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్‌స్వామి పాల్గొని భక్తులకు తమ ఆధ్యాత్మిక ప్రవచనాన్ని అందజేస్తారని తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న హోంగార్డులు

సూర్యాపేటటౌన్ : హోంగార్డులకు గౌరవ వేతనం పెంచడంతో పాటు ఇతర సదుపాయాలు కల్పించినందుకు గాను జిల్లా హోమ్ గార్డ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోంగార్డులు పాల్గొన్నారు.

ఎంఈఓకు సన్మానం

సూర్యాపేట : ఇటీవల సూర్యాపేట మండల అదనపు విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన శేషగాని శ్రీనివాస్ గౌడ్‌ను కవి, గాయకుడు, భవిష్య విద్యాసంస్థల ఎకానమిక్ డీన్ కొంపెల్లి దశరథ సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నోబుల్ హైస్కూల్ కరెస్పాండెంట్, భవిష్య విద్యాసంస్థల జిల్లా బాధ్యుడు నామాల గురుమూర్తి, తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) పట్టణ అధ్యక్షుడు శేషగాని నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

108 వాహనం కేటాయింపు

తుంగతుర్తి : తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఏరియా ఆస్పత్రికి ప్రభుత్వం సోమవారం నూతన 108 వాహనాన్ని కేటాయించింది. ప్రస్తుతం ఇక్కడ 108 వాహనం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా. ఇప్పటివరకు నూతనకల్, అర్వపల్లి మండలాల్లో మాత్రమే 108వాహనం ఉంది. అయితే తుంగతుర్తికి కూడా 108 వాహనం కేటాయించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హామీని అమలు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భానుపురి : అధికారంలోకి వస్తే గొల్ల, కుర్మలకు రూ. 2లక్షల నగదు బదిలీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని గొర్రెల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రాంబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలన్నారు. ట్యాంకు బండ్‌పై దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి, నాయకులు శ్రీనివాస్, సాంబయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి రూపం మార్చడం సరికాదు

తుంగతుర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం సరికాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, దుర్గయ్య, సోమయ్య, లక్ష్మి, జాని, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ నాన్‌టీచింగ్ వర్కర్స్ వేతనాలు పెంచాలి



కస్తూరిబా పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్లు

నూతనకల్ : కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్‌కు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంటా నాగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల ఎదుట నాన్ టీచింగ్ వర్కర్స్‌తో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి, సునంద, మల్లికాంబ, కవిత తదితరులు పాల్గొన్నారు.

సిరులు కురిపిస్తున్న సన్నవడ్లు

- పెన్‌పహాడ్ మండలంలో మూడు కొనుగోలు కేంద్రాలు
- క్వింటాకు రూ. 500 బోనస్ చెల్లిస్తున్న ప్రభుత్వం
- సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు



అనాజిపురంలోని కేంద్రంలో సన్నధాన్యాన్ని లారీలోకి ఎగుమతి చేస్తున్న హమాలీలు

పెన్‌పహాడ్ : సన్న రకం వడ్లు పండించిన రైతుల ముఖంలో పట్టరాని సంతోషం వ్యక్తమవుతోంది. ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం వడ్ల కొనుగోళ్లకు కూడా ప్రభుత్వం అనుమతి నిచ్చింది. దొడ్డు రకం వడ్లకు కల్పిస్తున్న మద్దతు ధర కంటే సన్నరకం వడ్లకు క్వింటాకు అదనంగా ప్రభుత్వం రూ.500 బోనస్ చెల్లిస్తోంది. దీంతో సన్న రకం వడ్లు పండించిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అనాజిపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో 72 మంది రైతుల నుంచి 2700 క్వింటాల ధాన్యాన్ని విక్రయించారు. వారిలో ఇప్పటికే 50మంది రైతులకు ప్రభుత్వం రూ.500 బోనస్ చెల్లించింది. మిగతా రైతులకు కూడా వెంటనే బోనస్ డబ్బులు వస్తాయని అధికారులు తెలుపుతున్నారు.

బోనస్ ఇవ్వడం సంతోషంగా ఉంది



ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి క్వింటాకు రూ. 500బోనస్ ఇవ్వడం సంతోషంగా ఉంది. సన్న రకం వరి పంటకు దిగుబడిలో వ్యత్యాసం ఉంటుంది. అందువల్ల వరి విత్తనాలకు కూడా సబ్సిడీ ఇవ్వాలి.

\- అన్నమేరి, రైతు, అనాజిపురం

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం



యాసంగిలో కూడా సన్న రకం వరిసాగు చేయాలని గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వం కేంద్రాలలో సన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తోందని వివరిస్తున్నాం. రైతులను ప్రోత్సహిస్తూ సన్న రకం వరి విత్తనాలు కొనుగోలు చేసేందుకు కృషి చేస్తున్నాం.

\- అనిల్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి

విద్యార్థులకు క్రీడలూ ముఖ్యమే



క్రీడా సామగ్రి అందజేస్తున్న కృష్ణకుమార్

సూర్యాపేట : విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమే అని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, విభిన్న పాత్రాభినయ కళాకారుడు, రచయిత డాక్టర్ పెండెం కృష్ణకుమార్ అన్నారు. సోమవారం పట్టణ పరిధి చింతల చెరువులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు క్రీడా, తదితర సామగ్రి అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం సతీష్ కుమార్, పాఠశాల అధ్యాపక బృందం ఆర్ రజిని, ఎండీ మేహనజ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గణిత ఒలింపియాడ్‌లో 'జయ' విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న జయ పాఠశాల యాజమాన్యం

సూర్యాపేటటౌన్ : రామానుజన్ గణిత అకాడమి - రామచంద్రాపురం వారు నిర్వహించిన గణిత ఒలింపియాడ్ ఫైనల్ లెవల్‌లో జిల్లా కేంద్రంలోని జయ ఐఐటీ ఒలింపియాడ్ పాఠశాల నుంచి తొమ్మిది మంది విద్యార్థులు జాతీయ, జిల్లా ర్యాంకులు సాధించినట్లు కరెస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. 5వ తరగతి నుంచి పి.వేదాన్షి జిల్లా మొదటి, 6వ తరగతి నుంచి కె.రిష్విక్‌సాయి జిల్లా మొదటి ర్యాంకు, 8వ తరగతి నుంచి వై.వీక్షణ ఆల్ ఇండియా రెండవ ర్యాంకు, వి.గౌతమ్ జిల్లా మొదటి ర్యాంకు, వి.జయ సూర్య జిల్లా రెండవ ర్యాంకు, 9వ తరగతి నుంచి పి.జయేంద్ర జిల్లా మొదటి ర్యాంకు, కె.అభినవ్ రెండవ ర్యాంకు సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కరెస్పాండెంట్‌తోపాటు డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలని ఎంపీకి వినతి



ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి ఆధ్వర్యంలో సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బొల్లంపల్లి, వేల్పుచర్ల గ్రామాలకు రోడ్లు నిర్మించాలని, అర్వపల్లి-కొమ్మాల బీటీ రోడ్డు రెన్యూవల్ చేయాలని కోరారు. జాజిరెడ్డిగూడెం నుంచి పర్సాయపల్లి స్టేజీ వరకు, జాజిరెడ్డిగూడెం నుంచి కొత్తగూడెం, అర్వపల్లి హైవే నుంచి ఖాజా నసీరుద్దీన్‌బాబా దర్గా వరకు బీటీ రోడ్లు నిర్మించాలని అన్నారు. జాజిరెడ్డిగూడెంలో సోడమ్మ గుడికి బీటీ రోడ్డు నిర్మించాలని, అలాగే మురుగు కాల్వల నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, సతీష్‌రెడ్డి, శిగ నసీర్ గౌడ్, బొర్ర గిరిబాబు, బొరోజు ఉపేందర్, బొల్లం సైదులు, మామిడి రాజ్‌కుమార్, మామిడి రాజు పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



పెన్‌పహాడ్ : నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

పెన్‌పహాడ్ : సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించి, కనీస వేతనం అందించాలని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఆవరణలో నాలుగవ రోజు సమగ్ర శిక్షా ఉద్యోగులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు మద్దతు ప్రకటించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సంద్యాల వినోద్, నల్లా శ్రీనివాసులు, అల్లాడి సత్యనారాయణ, యూటీఎఫ్ బాధ్యులు కీత వీరేందర్, రాంజీ, డీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆనందభాస్కర్, షేక్ ఉమర్, టీపీయూఎస్ బాధ్యులు జితేందర్‌రెడ్డి, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు జాన్, సక్రు, టీపీటీఎఫ్ రమేష్ పాల్గొన్నారు.

చివ్వెంల : ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు చేస్తున్న ధర్నా సోమవారం 4వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు వారికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నిమ్మల సునీత, వడ్డెపల్లి రవి, సైదానాయక్, జమాల్, భూపతి జానయ్య, ఐలయ్య, రజిత పాల్గొన్నారు.

తుంగతుర్తి : సమగ్ర శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు మల్లయ్య అన్నారు. సోమవారం ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ఎస్ఎస్ఏ ఉద్యోగులు నిర్వహించిన 4వ రోజు నిరసన దీక్షలో పాల్గొని మాట్లాడారు.

మద్దిరాల : సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య సోమవారం అన్నారు. మండల కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు నిర్వహిస్తున్న దీక్షకు డీటీఎఫ్, టీపీటీఎఫ్ సంఘీభావం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : సమగ్ర శిక్షా ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని నూతనకల్ మండల వనరుల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ప్రకటించాయి.

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తిరుమలగిరి మండల శాఖ పూర్వ అధ్యక్షుడు సీహెచ్.సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన దీక్ష సోమవారం 4వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. అలాగే పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కసిరెడ్డి అశోక్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూక్యా లక్ష్మణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పల్లా వెంకటేశ్వర్లు మద్దతు ప్రకటించారు.

నాగారం : సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ)లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు స్వామిగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం నాగారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ఎస్ఎస్ఏ ఉద్యోగుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు గుండెటి లక్ష్మణ్‌రావు, ఉమామహేశ్వరి, జీహెచ్ఎంలు జ్ఞానేశ్వరచారి, వెంకటేశ్వర్‌రెడ్డి, బూరానొద్దీన్ మద్దతు తెలిపారు.

అర్వపల్లి : సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నోముల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అర్వపల్లిలోని ఎమ్మార్సీ భవనంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి. బాలునాయక్, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, జటంగి నాగయ్య పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టులతో సృజనాత్మకత పెంపొందుతుంది



అర్వపల్లి : పోటీలను నిర్వహిస్తున్న ఎంఈఓ

పెన్‌పహాడ్ : విద్యార్థులకు నిర్వహించే వివిధ టాలెంట్ టెస్టుల ద్వారా వారిలో సృజనాత్మకత పెంపొందుతుందని ఎంఈఓ నకిరేకంటి రవి, మండల నోడల్ అధికారి వస్రాం అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్టులకు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, రెడ్యానాయక్, బయోసైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జాజిరెడ్డిగూడెం మండల స్థాయిలో సోమవారం అర్వపల్లిలోని ఎమ్మార్సీ భవనంలో బయోసైన్స్ టాలెంట్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బి. బాలునాయక్ పరీక్ష పత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్



చివ్వెంల : అరెస్టయిన మాజీ సర్పంచ్‌లు

చివ్వెంల : సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలనే డిమాండ్‌తో తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమం నేపథ్యంలో పోలీసులు మాజీ సర్పంచ్‌లను సోమవారం ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు జూలకంటి సుధాకర్ రెడ్డి, రాజుతండా మాజీ సర్పంచ్ ధరావతు భద్రు నాయక్, తిర్మలగిరి మాజీ సర్పంచ్ కంచర్ల గోవింద రెడ్డి, బి.చందుపట్ల మాజీ సర్పంచ్ క్రిష్ణ, మొగ్గయ్య గూడెం మాజీ సర్పంచ్ నాగు నాయక్ ఉన్నారు.

తిరుమలగిరి : చలో అసెంబ్లీ పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం స్థానిక పోలీసులు మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు ఆకుల వీరయ్య, కరుణాకర్, మోహన్ బాబు, రవీందర్, దేవా, శ్రీను ఉన్నారు.

నూతనకల్ : నూతనకల్‌లో మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు చూడి లింగారెడి, మాజీ సర్పంచ్‌లు కొచ్చెర్ల బాబు, కొంపెల్లి రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

పెన్‌పహాడ్: పెన్‌పహాడ్‌లో అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు భిక్షం, బిట్టు నాగేశ్వర్‌రావు, నెమ్మాది నగేష్, షరీఫ్, లక్ష్మణ్, రామకృష్ణారెడ్డి ఉన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలో అరెస్టయిన వారిలో బైరబోయిన సునీతారామలింగయ్య, పీరమ్మ, దానం సుజాతయాదగిరి, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

మద్దిరాల : మద్దిరాలలో అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు బర్పటి ఉపేందర్, వెలుగు వెంకన్న, వల్లపు యాకయ్య, తదితరులు ఉన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



తిరుమలగిరి : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



తుంగతుర్తి : జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు

భానుపురి : నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల కోరిక తీర్చి, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని తెలంగాణ సమాజం మరువదని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు అన్నారు. సోమవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజాద్ అలీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా యువజన అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, పోలగాని బాలు గౌడ్, చంచల శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, గండూరి రమేష్, రావుల రాంబాబు, పందిరి మల్లేష్, ఆలేటి మాణిక్యం, కరీం, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తిరుమలగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్, మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, సుంకరి జనార్దన్, ఎండీ.హఫీజ్, రాపాక సోమేష్, బత్తుల శ్రీను, లక్ష్మయ్య, వంశీ, బర్ల సోమేష్, ప్రేమ్ ప్రసాద్, హీరూనాయక్, పందిరి శ్రీను, మోహన్, మల్లయ్య, విష్ణు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు అజయ్‌కుమార్, రాంబాబు, రాజయ్య, వెంకటేశ్వర్లు, అనోక్, నాగయ్య, మల్లేష్, సత్తమ్మ, వెంకన్న, ఆనందరావు, నాగరాజు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, మాజీ జెడ్పీటీసీ బానోతు మంజుల మాన్‌సింగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాక అమృతమల్లు, చామకూరి శ్రీనివాస్, వాసంపెల్లి వెంకట్‌రెడ్డి, మట్టిపెల్లి లింగయ్య, మామునూరి ఉపేందర్, వాసంపెల్లి వెంకట్‌రెడ్డి, యాకయ్య, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

చిన్ననెమిలలో హెల్త్ క్యాంపు

సోనియగాంధీ జన్మదినం సందర్భంగా చిన్ననెమిలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకుడు ముజీబ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుతిబుద్దీన్, మార్కెట్ డైరెక్టర్ నసీమా నజీర్, గ్రామ అధ్యక్షుడు గంగయ్య పాల్గొన్నారు.

నాగారం : నాగారం మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం ఎక్స్‌రోడ్డులో కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యయాదవ్, కన్నెబోయిన వెంకటభిక్షం, నాతి వీరమల్లు, ఎల్మకంటి సోమన్న, జూజుల వీరయ్య, ఎర్ర యాదగిరి, పానుగంటి నర్సింహారెడ్డి, బయ్యం వెంకన్న, యారాల ఇంద్రాసేనారెడ్డి, రాంరెడ్డి, పంది శ్రీను, రాంమూర్తి, రాంరెడ్డి, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.



మద్దిరాల : కేక్ కట్ చేస్తున్న నాయకులు



మద్దిరాల : హెల్త్ క్యాంపు..



నాగారం : జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు ఆపేవరకూ పోరాటం



కుడకుడలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

చివ్వెంల : మోతె మండలం రావిపహాడ్ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను ఆపేంతవరకు పోరాడుదామని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. సోమవారం మండల పరిధిలోని కుడకుడ గ్రామంలో పోరాటానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. పరిసర ప్రాంత గ్రామాల ప్రజలను మోసం చేస్తూ ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తున్నారని అన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల చుట్టూ పది కిలోమీటర్ల వరకు పంటలు పండవని, దీని వల్ల వలస పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఫ్యాక్టరీ నిర్మాణ పనులను అడ్డుకోవడంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య, ఎస్‌కే సయ్యద్, మారసాని చంద్రకళ, రేణుక, సజయమ్మ, మోహన్, శంకర్, పేర్ల మల్లమ్మ, బొజ్జ యల్లమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పనులు ఆపకుంటే ఫ్యాక్టరీని ముట్టడిస్తాం

ఆత్మకూర్(ఎస్) : మోతె మండలం రావిపహాడ్‌లో ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ జరుపకుండా నిర్మిస్తున్న ఎస్ఎంకే విత్తనాల ఫ్యాక్టరీ పనులను ఆపకుంటే ఫ్యాక్టరీని రైతులతో ముట్టడిస్తామని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ హెచ్చరించారు. ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11నుంచి జరిగే ప్రచార యాత్ర, సంతకాల సేకరణ పోస్టర్లను సోమవారం సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో శెట్టిగూడెం గ్రామంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాకి నారాయణ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకట్ రెడ్డి, పానుగంటి మల్లారెడ్డి, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, వీరయ్య, ఉపేందర్ రెడ్డి, కాకి పాపిరెడ్డి, గజ్జి శంకర్, లింగారెడ్డి, సాయి, ఉత్తరమ్మ, సామ్రాజ్యం, లక్ష్మి, ముత్తయ్య, గంగయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

అర్వపల్లి : ఆలస్యంగా కొనుగోళ్లు.. ఆందోళనలో రైతులు అనే శీర్షికన సోమవారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. అర్వపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో హమాలీల కొరతతో ధాన్యం కొనుగోళ్లు నెమ్మదిగా జరుగుతున్నాయి. ఈ విషయమై వచ్చిన వార్తకు అధికారులు స్పందించి ఇక్కడి కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. బీహార్ రాష్ట్రానికి చెందిన హమాలీలను రప్పించి, అదనంగా లారీలను సమకూర్చి కొనుగోళ్లను వేగవంతం చేశారు. కార్యక్రమంలో డీటీసీఎస్ నాగలక్ష్మి, గిర్దావర్ శ్రీకాంత్, ఏపీఎం మల్లేష్, సీసీ నగేష్ పాల్గొన్నారు.

సాక్షి ఎఫెక్ట్..



హమాలీలతో మాట్లాడుతున్న అధికారులు

కాంగ్రెస్ ఏపూరు అధ్యక్షుడిగా లింగయ్య

ఆత్మకూర్(ఎస్) : కాంగ్రెస్ పార్టీ ఏపూరు గ్రామశాఖ అధ్యక్షుడిగా బుడిగ లింగయ్య నియమితులయ్యారు. బుడిగ లింగయ్యకు మండల శాఖ అధ్యక్షుడు శిగ శ్రీనివాస్ నియామకపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామిడి రమేష్‌రెడ్డి, అనిల్‌కుమార్, కందాళ రాంరెడ్డి, మూల యల్లయ్య, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఇంటి వద్ద పిల్లలను చదివించాలి

సూర్యాపేటటౌన్ : విద్యార్థులు కళాశాల నుంచి ఇంటికి రాగానే సెల్‌ఫోన్‌లు వాడకుండా చదువుపై దృష్టి పెట్టేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో డీఎస్ ప్రసాద్, వాసు, బసునున్నిస బేగం, సైదులు, గురవయ్య, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు చీకూరి కృష్ణ, నవీన్ పాల్గొన్నారు.

ప్రజాపాలనలో 9వేల దరఖాస్తులు

అర్వపల్లి : గత ఏడాది డిసెంబర్‌లో నిర్వహించిన ప్రజాపాలనలో జాజిరెడ్డిగూడెం మండలం నుంచి ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 9వేల దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కోమటిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల ఇంటింటి సర్వేను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం కొత్తగా ఎవరూ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ నెల 27 వరకు సర్వే జరుగుతుందని తెలిపారు. సర్వే సందర్భంగా ఇందిరమ్మ మొబైల్ యాప్‌లో అన్ని వివరాలను నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గోపి, టెక్నికల్ అసిస్టెంట్‌లు దీపిక, నాగమణి, ఫీల్డ్ అసిస్టెంట్ పరశురాములు పాల్గొన్నారు.

జాలీ ఫోనిక్స్ ఆంగ్లం అమలు చేయాలి

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇంగ్లిష్‌ను సులభంగా అర్థం చేసుకోవడానికి కలెక్టర్ ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన జాలీ ఫోనిక్స్ ఆంగ్లంను పకడ్బందీగా అమలు చేయాలని ఎంఈఓ బి.బాలు నాయక్ కోరారు. తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో సోమవారం జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెలలో మధ్యంతర పరీక్షలు(ఎఫ్ఎల్ఎన్)నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ కుంభం ప్రభాకర్, కార్యదర్శి జి.చంద్రారెడ్డి, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు ఎల్. యాదమ్మ, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

నాగారం : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని తహసీల్దార్ వి.బ్రహ్మయ్య అన్నారు. సోమవారం ఈటూరు జెడ్పీహెచ్ఎస్‌లో సీఎం కప్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ధార శ్రీనివాస్, ఎంఈఓ వాసం ప్రభాకర్, ఎంపీఎస్ఓ చింతమల్ల రమేష్, పీడీ చెగోని కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో మంగళవారం నుంచి నిర్వహించే సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి, ఎంపీఓ సంజీవయ్య, పీడీలు పాల్గొన్నారు.

వరిలో విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన

పెన్‌పహాడ్ : గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మల్లారెడ్డి యూనివర్సిటీ బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినులు దూపహాడ్ గ్రామంలో రైతులకు వరిలో విత్తన శుద్ధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ ఐశ్వర్య, అక్షయ, అక్షిత, అమూల్య, భావన, భవాని, భవ్య, దీక్షిత, దీప్తి ప్రియ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

డబ్బులను రికవరీ చేయాలి

మద్దిరాల : గోరెంట్ల గ్రామానికి చెందిన వీబీకే నుంచి మహిళా సంఘాల డబ్బులను రికవరీ చేయించాలని మహిళా సంఘం సభ్యులు సోమవారం తహసీల్దార్ అమీన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. వీబీకే దాదాపు రూ.28లక్షలకు పైగా డబ్బులను బ్యాంకులో కట్టకుండా తన సొంత అవసరాలకు వాడుకున్నట్లు తెలిపారు. వీబీకే గతంలో జిల్లా అధికారుల సమక్షంలో డబ్బులు తిరిగి చెల్లిస్తానని ఒప్పుకొని ఇంకా ఇవ్వడంలేదని వాపోయారు. బ్యాంకుల నుంచి తమకు నోటీసులు వస్తున్నాయని, డబ్బులను రికవరీ చేయాలని కోరారు.